# వివేకానంద కాలనీలో పేదల ఇళ్లు కూల్చివేత...







రేణిగుంట: ఫిబ్రవరి 8,పెన్ పవర్

పట్టణంలోని వివేకానంద కాలనీ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున పేదల ఇళ్లను జెసిబి లతో కూల్చివేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. గత ప్రభుత్వం లో తూకివాకం లెక్కదాకాల సర్వే నంబర్ 769/2 నిరుపేదలైనా 22 మంది లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఇంటి స్థలాలు కేటాయించగా వారు చేపట్టిన నిర్మాణాలను రాజకీయ కక్షతోనే తొలగించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము వైయస్సార్ సిపి సానుభూతి పరులమని ఆ నెపంతో మా ఇళ్ళను కూల్చివేశారని బాధితులు వాపోయారు.

**అక్రమ వసూళ్లకు లొంగక పోవడమే కారణమా..**

కూటమి నేతలు ఇంటికి లక్ష రూపాయలు చొప్పున వసూలు చేయాలని చూశారని అందుకు తాము నిరాకరించడంతోనే తెల్లవారుజామున ఏడు గంటలకు దౌర్జన్యంగా కూల్చివేతలు చేపట్టారని బాధితులు ఆరోపించారు. సదరు రేకుల ఇళ్లకు పంచాయతీ అనుమతులు ఎన్ ఓసి, హౌస్ టాక్స్ మరియు విద్యుత్ శాఖ అనుమతులు ఉన్నా కూడా దౌర్జన్యంగా కూల్చివేతలు చేపట్టారని బాధితులు ఆరో. అధికారుల కన్ను సన్నల్లోనే ఈ కక్ష సాధింపు చర్యలు జరిగాయని తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# పెద్ద శేష వాహనంలో భక్తులకు దర్శనమిచ్చిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి.

తిరుపతి,పెన్ పవర్,ఫిబ్రవరి 08.

పెద్దశేష వాహనంపై వైకుంఠ నారాయణుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చాడు కళ్యాణ వెంకటేశ్వర స్వామి. శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు ఆదివారం రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారు పరమపద వైకుంఠ నారాయణుడి అలంకారంలో కటాక్షించారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ స్వామి అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని సేవించుకున్నారు.

శేషుడు స్వామివారికి మంచం, పరుపు, ఛత్రం మూడూ తానే అయి శేషశాయి అనే పేరును సార్ధకం చేస్తున్నారు. శేషుణ్ణీ దర్శించే భక్తుల్ని కాపాడుతానని, మీరందరూ శేషుని వలె నాకు నిత్యసేవకులుగా ఉండి సత్ఫలితాలు పొందాలని ఈ వాహనసేవ ద్వారా స్వామివారు బోధిస్తున్నారు.వాహనసేవలో టీటీడీ జేఈవో శ్రీ వి.వీరబ్రహ్మం, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపినాథ్, కంకణబట్టార్ శ్రీ బాలాజీ రంగాచార్యులు, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ మునికుమార్, శ్రీ ధనశేఖర్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయింది

**" మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి'**



పెళ్లకూరు,పెన్ పవర్, ఫిబ్రవరి 8

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీకి పాటుపడే మంచి నాయకుడిని కోల్పోయిందని రాష్ట్ర వైకాపా జనరల్ సెక్రటరీ, మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం పెళ్లకూరు మండల పరిధిలోని ముమ్మారెడ్డి గుంట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వైయస్సార్ పార్టీ నాయకుడు ఎం చెంగయ్య పార్టీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్పునిచ్చారు. చంగయ్య మరణం అటు కుటుంబ సభ్యులతో పాటు పార్టీకి కూడా తీరని లోటేనని వెల్లడించారు. అంత్యక్రియ కార్యక్రమానికి రాష్ట్ర యూనియన్ ట్రైడు కౌన్సిలర్ మెంబర్ మోహన్, రఘు నాయుడు, పెళ్లకూరు మండలం వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షులు దయ కృష్ణ, జడ్పిటిసి ప్రిస్కిల్లా, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఒబ్బు. వెంకటరత్నం, బాలు, సురేష్, గురవయ్య, పోలయ్య, సర్పంచ్ ధర్మయ్య పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేసిన సంచి. కృష్ణయ్య...

పెళ్లకూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 8

మండలంలోని స్థానికంగా ఉన్న పెళ్లకూరు మిట్ట దళిత కాలనీలో దళిత బహుజన నాయకుడు గంధం తిరుపాలు ఆదివారం నాడు ఆకస్మికంగా మృతి చెందగా మండలంలోని ముమ్మారెడ్డి గుంట గ్రామంలో వైసీపీ నాయకుడు మట్టిపాటి చెంగయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం నాడు మృతి చెందాడు. మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆదివారం నాడు ఇద్దరు మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య కుటుంబ సభ్యులు ఓదారుస్తూ ప్రభుత్వ పరంగా మీకు ఎలాంటి సహాయం అయినా తప్పకుండా జరిగేలా చూస్తానంటూ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కృష్ణయ్య తో పాటు కోట రమేష్ యాదవ్, మేక పిల్ల రవి, మెరుం చంద్ర, రాపూరు పరశురాం పాల్గొన్నారు.





# లేబర్ కోడ్ రద్దు చేయాలని సదస్సు వక్తల డిమాండ్

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 08,

పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాల నందు సదస్సు నిర్వహించి లేబర్ కోడ్ లను రద్దుచేయాలని వక్తలు డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి అధ్యక్షులుగా గిరిధర్ గుప్తా,ఎల్ఐసి కుమార్ స్వామి,లేబర్ కోడ్ ని గురించి సదస్సులో ప్రస్తావించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని స్థానిక రాష్ట్ర నాయకుడు వ్యవసాయ కార్మిక రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ దళాల సుబ్బారావు, సిఐటియు గిరిధర్ గుప్తా,ఐఎఫ్టియు రాష్ట్ర నాయకురాలు అంగన్వాడి విఆర్.జ్యోతి,ఏయూటి ఎస్,రవి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు కార్మిక సంఘం, మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లేబర్ కోడు రద్దు చేయాలని సదస్సు జరిగింది.ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ లో కార్మికులకు, ఉద్యోగులకు,నష్టం వాటిల్లే విధంగా పనిగంటలను పెంచి కార్మికుల హక్కులను హరించడం,అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మారుస్తూ విబిజి రాంజీ అనే పేరుతో,కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకుని రావడం, రైతులకు,కార్మికులకు నష్టం కలిగించే విధంగా జీవోలను తీసుకొని రావడంతో,అదేవిధంగా 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు, రోజు కూలి 600 రూపాయల సాధన కోసం,గ్రామీణ మరియు ప్రాంత వ్యవసాయ మరియు ఉపాధి కూలీలను ఐక్యం చేసిపోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ఉపాధ్యక్షుడు గంగరాజు హాలో బిల్డింగ్ కార్యదర్శి జయంతి,రాజా, లక్ష్మయ్య,ప్రధాన కార్యదర్శి అంగన్వాడీ వెంకటరత్న,ఆశా వర్కర్ పద్మ,భాగ్య, ఏఐటియూసి శంకర, సుబ్రహ్మణ్యం,ప్రజా నాటక మండలి ప్రతాప్, ఆర్టీసీ భాష,జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు గంగరాజు,సిఐటియు ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఆరోగ్య సూత్రాలు అవసరం

**క్యాన్సర్ వ్యాధిపై అవగాహన తప్పనిసరి**

**కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**



కావలి ఆర్ సి ఇంచార్జి పెన్ పవర్ ఫిబ్రవరి 8

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి జాగ్రత్తలు పాటించాలని, క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోక్యాన్సర్పై అవగాహన పెంచుతూ ప్రజల్లో ఆరోగ్య జాగ్రత్తలపై చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో 3ఖ వాక్ నిర్వహించారు. మెడికవర్ క్యాన్సర్ వైద్యులు ,కావలి ×హీూ, సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్, నలంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాన్సర్ అవగాహన ర్యాలీ భారీగా జరిగింది. ఈ ర్యాలీలోకావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి చెందిన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నాడని అన్నారు.. కావలి =ఖూ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ 3ఖ వాక్ విట్స్ కాలేజీ శాప్ గ్రౌండ్ వరకు కొనసాగింది..వైద్యులు,విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకం సాధించిన బట్టేపాడు విద్యార్థిని సిహెచ్ రాణి

ఆత్మకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 8.



జాతీయస్థాయికి ఎంపికైన బట్టేపాడు విద్యార్థిని సిహెచ్ రాణి బట్టేపాడు గ్రామానికి చెందిన సిహెచ్ రాణి 9వ తరగతి, బట్టేపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని, అండర్-17 విభాగంలో 49 కేజీల బరువు కేటగిరీలో ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్తూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించింది. ఈ విజయంతో ఆమె జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.కావాటి వెంకట కృష్ణయ్య పీడీ శిక్షణలో రాణి ఈ ఘన విజయం సాధించింది. బట్టేపాడు గ్రామంలో పుట్టి, అదే గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్లో చదువుకుంటూ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం గ్రామానికి గర్వకారణంగా మారింది.ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పిడి వెంకట్ కృష్ణయ్య, సిహెచ్ రాణిని ఘనంగా అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఏ డి డి ఎల్ పి పి వసంత్ కుమార్‌కు ఘన సన్మానం

గూడూరు,పెన్ పవర్, ఫిబ్రవరి,8:



గూడూరు పట్టణంలోని అల్లూరు ఆది శేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాది కొత్తపల్లి వసంత్ కుమార్ కు ఘనంగా సన్మానం నిర్వహించారు. 7వ అదనపు జిల్లా కోర్టు గూడూరుగా రాష్ట్ర ప్రభుత్వం వసంత్ కుమార్‌ను నియమించిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వాకర్స్ హెల్త్ క్లబ్ సభ్యులు వసంత్ కుమార్‌ను శాలువాలు, పూలమాలలు, ఫ్లవర్ బొకేలు, మెమెంటోలతో సత్కరించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, వసంత్ కుమార్ అందరితో కలిసిమెలిసి ఉండే మంచి వ్యక్తి అని, ఆయన ప్రతిభ, నిజాయితీ కారణంగానే గతంలో రెండు సార్లు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం మూడవసారి రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఏ డి డి ఎల్ పి పి గా నియమించడం ఎంతో ఆనందకరమని పేర్కొంటూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పి.వి.కె.శర్మ, బొడ్డు కృష్ణయ్య, పురుషోత్తం, విజయ్, బాషా, లాయర్ సాయి, పెటేటి శ్రీను, వైభవ్ రాజు, ప్రభాకర్, శశి, లవ, సుమన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి: సీపీఎం

గూడూరు, పెన్ పవర్,ఫిబ్రవరి 08:



లేబర్ కోడ్ల రద్దు కోసం ఫిబ్రవరి 12న జరుగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గూడూరు సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం గూడూరు పట్టణ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ అధ్యక్షతన డివిజన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సీపీఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యుడు తిరకాల సుధాకర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులను కాలరాసేలా ఉండి, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. పని గంటల పెంపు, కనీస వేతనాల అమలులో నిర్లక్ష్యం, యూనియన్లు, సమ్మె హక్కులపై ఆంక్షలు వంటి అంశాలతో కార్మికులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమ్మె వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు టి. వెంకట రామిరెడ్డి, బి.వి. రమణయ్య, దారా కోటేశ్వరరావు, అడపాల ప్రసాద్, గండికోట మధు, ఎస్.కే. జిలాని తదితరులు పాల్గొన్నారు.

# తాటితోపు గ్రామంలో చోరీ.

**-68 గ్రా, బంగారం, 30 వేల నగదు అపహరణ.**

తిరుపతి, పెన్ పవర్, ఫిబ్రవరి 8.




తాళాలు వేసిన ఇంటి తలుపులను బద్దలు కొట్టారు చోరులు, ఇంటిలోని 68 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 30 వేల నగదను అపహరించి చేతివాటం ప్రదర్శించారు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు..... తిరుపతి రూరల్ మండలం వెంకటపతి నగర్ పంచాయితీలోని తాటితోపు గ్రామంలో నివాసముంటున్న ప్రభాకర్, సాయి లక్ష్మి,భార్యాభర్తలు. అయితే తిరుపతి వరదరాజు నగర్ లో నివాసముంటున్న సాయి లక్ష్మి బావ అనారోగ్యం బారిన పడటంతో ఈ నెల 3న ఇంటి తలుపులు తాళాలు వేసి వెళ్లారు, ఈనెల 8న తిరిగి ఇంటికి చేరుకోవడంతో తాళాలు వేసిన తలుపులు తెరచి ఉండగా ఇంటిలోని వస్తువులు చల్లాచదారుగా ఉండడంతో పోలీసులకు సమాచారం. దీంతో తిరుపతి రూరల్ సీఐ సిబ్బంది చేరుకొని వేలిముద్ర నిపుణులతో ఆధారాలు సేకరించారు బాధితురాలు సాయి లక్ష్మీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ శ్రీరాములు విచారణ చేపట్టారు నిందితులను పట్టుకోవడానికి ప్రణాళికరం రూపొందించారు

# భక్తులపై టీటీడీ విజిలెన్స్ దాడి.

తిరుపతి,పెన్ పవర్. ఫిబ్రవరి 8.

తిరుపతిలోని తిరుచానూరు పద్మావతి ఆలయం వద్ద భక్తుడి పై విజిలెన్స్ సిబ్బంది చేయి చేసుకుని దాడి చేసినట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు. పద్మావతి ఆలయం సెక్యూరిటీ స్కానింగ్ సెంటర్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. దీంతో నాపై చేసుకోవడానికి నీవెవరు...? నీ పేరేంటి...?నీవెవరు నన్ను కొట్టడానికి అంటూ ప్రశ్నించారు. దీంతో భక్తుడిపై చేయి చేసుకోవడమే కాకుండా ప్రశ్నించినందుకు తోటి సిబ్బందిచే ఆ భక్తుడిని బయటకు నెట్టివేసి దూరసుగా ప్రవర్తించారు విజిలెన్స్ సిబ్బంది. తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్రానికి భక్తులు ఎక్కడెక్కడ నుండో వస్తుంటారు వాళ్లపై ఇలా దాడి చేయడం తగదని,భక్తుల రక్షణ కరువైందన్న విమర్శలు వస్తున్నాయి. భక్తులపై దాడి చేసిన ఘటనను చూసిన తోటి భక్తులు మండిపడుతున్నారు. భక్తులపై దాడి చేసిన ఘటనపై తిరుచానూరు పోలీసులను వివరణ కోరగా..... గొడవ జరిగిన విషయం తెలిసింది.అయితే తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని వస్తే కేసు నమోదు చేస్తా మంటున్నారు.





## మాధవ మాల గ్రామపంచాయతీలో నూతన కమిటీ ఎన్నికలు విజయవంతం

**- సయ్యద్ కరీముల్లా అధ్యక్షుడిగా ఎంపిక.**

ఏర్పేడు, పెన్ పవర్, ఫిబ్రవరి ,08 :
మండలంలోని మాధవ మాల గ్రామపంచాయతీలో నూతన కమిటీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ అధ్యక్షుడిగా సయ్యద్ కరీముల్లా ఎన్నిక కాగా, రైతు అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి, బీసీ అధ్యక్షుడిగా పెరుమాళ్ ఆచారి, ఎస్సీ అధ్యక్షుడిగా సురేష్‌ను ఎంపిక చేశారు. మహిళా అధ్యక్షురాలిగా గౌస్య, యువజన సంఘం అధ్యక్షుడిగా అంకయ్య, విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ఉదయ్ బాధ్యతలు స్వీకరించారు. సోషల్ మీడియా బాధ్యతలను అభిషేక్‌కు అప్పగించగా, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాసులు రెడ్డి, మస్తాన్, చిరంజీవి, అక్బర్ బాషా ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా కుమార్, ముని రాజా, నాగరాజు, వీర రాఘవులు ఎంపికయ్యారు. ఈ ఎన్నికలు అంజిమేడు సర్పంచ్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగాయి.

## ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ పోలీస్ వారి విజ్ఞప్తి.



ఆత్మకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 8.
ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక మంది మృతి చెందడమే కాకుండా, కొందరు తీవ్రమైన గాయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల కూడా కుటుంబాలు రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున, ప్రజలు రోడ్డు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరడమైనది. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆత్మకూరు పోలీస్ వారు విజ్ఞప్తి చేస్తున్నారు. గౌరవనీయులైన నెల్లూరు జిల్లా ఎస్పీ మేడం డా. అజిత వేజెండ్ల ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఆత్మకూరు ఎస్‌డీపీఓ శ్రీ కె. వేణుగోపాల్ గారి మార్గదర్శకత్వంలో, ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. గంగాధర్ గారి పర్యవేక్షణలో, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా నేషనల్ హైవే పై ఉదయం మరియు సాయంత్రం వేళల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ ఆత్మకూరు శ్రీ ఎస్.కే. జిలాని వారి సిబ్బంది సుమారు 300 వాహనాలను ఆపి, వాహనదారులకు రోడ్డు భద్రత, హెల్మెట్ ప్రాధాన్యత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించి, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు తోడ్పడాలని కోరడమైనది

## శ్రీవారి సన్నిధిలో నిధి అగర్వాల్..

పెన్ పవర్ ఫిబ్రవరి 8.
ప్రముఖ నటి నిధి అగర్వాల్ ఈ రోజు ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం తిరుమల చేరుకున్న నిధి అగర్వాల్ కు టీటీడీ అధికారులు స్వాగతం పలికి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించారు. స్వామి వారిని దర్శించుకున్న తర్వాత రంగనాయకుల మండపంలో నిధి అగర్వాల్ కు వేద పండితులు ఆశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు. ఆలయం నుంచి వెలుపలికి వచ్చిన తర్వాత నిధి అగర్వాల్ తో సెల్ఫీల కోసం భక్తులు ఉత్సాహం ప్రదర్శించారు.

# కల్తీ నెయ్యి కుంభకోణ కారకులు వైకాపా పాలకులే

**" జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ "**

పెళ్లకూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 8
పరమ పవిత్ర పుణ్యక్షేత్రమైన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తులకు సరఫరా చేసే లడ్డు తయారీలో కల్తీ నెయ్యి కుంభకోణ కారకులు వైకాపా పాలకులేనని సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం ఆయన ఉప ముఖ్యమంత్రి

కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కల్తీ నెయ్యి సరఫరా చేసిన పెళ్లకూరు మండల పరిధిలో ఉన్న వైష్ణవి డైరీ వద్ద తాళ్ల. రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమ పవిత్రమైన తిరుమల లడ్డు తయారీలో కల్తీ నెయ్యిని వాడి దుస్సాహసానికి పాల్పడిన వైకాపా నాయకులకు ఆ భగవంతుడే

తగిన గుణపాఠం చూపిస్తాడని వెల్లడించారు. తిరుమల పవిత్రతపై జరిగిన దాడి హిందూ ధర్మంపై జరిగిన కుట్రగా భావిస్తూ, ఈ చర్యకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. ఆనాడు టీటీడీ 10 లక్షల కిలోల ఆవు నెయ్యి సరఫరా కోసం ఈ - టెండర్ విడుదల చేసింది. నెయ్యి సరఫరా చేయాలంటే తిరుమల పుణ్యక్షేత్రం నుండి 1500 కి. మీ పరిధిలో సరఫరా చేసే డైరీ ఉండాలి. ఆ నిబంధనను నీరుగార్చి సమీపంలోని పునబాక గ్రామపంచాయతీలో ఉన్న వైష్ణవి ప్లాంట్ ద్వారా కల్తీ నెయ్యి తయారీకి అనువైనదిగా ఎంచుకున్నట్లు తెలియజేశారు. కిలో స్వచ్ఛమైన ఆవు నెయ్యి 319.80రూ, వాణిజపరంగా సాధ్యం కాని ధరకు టెండర్లు నిర్ణయించారు. కాంట్రాక్టర్ ను ఎం ఎస్ ఏ ఆర్ డైరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ - రాజు రాజశేఖరన్ కు దక్కేలా కుతంత్రాలు చేశారు. ఈ కంపెనీకి స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేనట్లుగా బట్టబయలైంది. ఈ కుంభకోణంలో పూమిల్ జైన్, ఆధీనంలో ఎంఎస్ బోలి బాబా ఆర్గానిక్ డైరీ, ఎమ్మెస్ హర్ష ఫస్ట్ డైరీ వంటి సంస్థల భాగస్వామ్యం ఉన్నట్లు కూడా విచారణలో వెల్లడైందని అన్నారు. వీరికి వైష్ణవి డైరీ షేర్లను బదిలీ ద్వారా స్వాధీనం చేసుకున్నారు. ఆపై కల్తీ నెయ్యి తయారీకి కేంద్రంగా మార్చుకొని తయారు చేసి సరఫరా అయినట్లు ప్రకటించారు. పోలీసుల విచారణలో వైష్ణవి డెయిరి కి ఆవు నెయ్యి తయారీ యూనిట్ కాదని, ఇడ్లీ, దోస పిండి, ఐస్ క్రీమ్, పీనట్ చిక్కి, పలు రకాల స్వీట్లు తయారీకి పరిమితమైందని తెలియజేశారు. కల్తీ లడ్డులో స్వచ్ఛమైన ఆవు నెయ్యికి బదులు పలు రకాల రసాయనిక మిశ్రమాలైన పామ్ ఆయిల్, పామ్ స్టీరింగ్, పామ్ కర్నల్ ఆయిల్ కల్తీ అయినట్లు నిర్ధారించారు. ఈ కుంభకోణానికి అడ్డదారు టెండర్లు, సరఫరా లో నకిలీ వాహనాల నెంబర్లు ట్రాన్స్పోర్ట్ రికార్డులను కూడా సృష్టించినట్లు అధికారులు గుర్తించారని ఆయన అన్నారు. కోట్లాదిమంది దైవ ప్రసాదంగా భక్తిశ్రద్ధలతో తీసుకొని కల్తీ లడ్డు తయారీకి నకిలీ నెయ్యి సరఫరా చేసి గత పాలకులు పాపం మూటగట్టుకుని అపవిత్రతకు ఆదర్శకులుగా మారారని ఖండించారు. ఇకనైనా నాటకాలు మాని వైకాపా పాలకులు దైవ సన్నిధిలో క్షమాపణలు కోరినట్లయితే


వెంకటేశ్వర స్వామి క్షమించే అవకాశం ఉందని



సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ దుస్సాహసానికి పాల్పడిన వారందరూ తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని హెచ్చరించారు. డైరీ గేటు వద్ద ప్లకార్డులతో నిరసన చేపట్టారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, మండలపార్టీ అధ్యక్షులు మల్లం విజయ్, ఏఎంసి డైరెక్టర్ గిండీ సతీష్, కేశవులు రెడ్డి, ఓజిలి మండల అధ్యక్షులు గోపి, నాయుడుపేట మండల ఉపాధ్యక్షులు బొల్లకాయల కిరణ్, పెళ్లకూరు మండల ఉప అధ్యక్షులు కుంపటి శీను, అరిగల్లె శివ, తాళ్ల రెడ్డి శ్రీనివాస్, సుమతి రావు, రాజు, శోభన్, గురునాథం, సురేష్, సంయుక్త కార్యదర్శి ఒప్పు చంద్రశేఖర్, సందీప్, ప్రభు ఉపేంద్ర, జ్యోతిష్, భాను ప్రకాష్, పవన్ కళ్యాణ్, వీర మహిళలు రోహిణి, సల్మా, హేమలత, జనసైనికులు పాల్గొన్నారు.

# అటవీశాఖ కార్యాలయం వద్ద అసాంఘిక కార్యకలాపాలు ?

**-కార్యాలయం ముందు తోపుడు బండ్ల సమూహం**
**- అటుపై కన్నెత్తి కూడా చూడని అధికారులు**




పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 08.
పలమనేరు నియోజకవర్గ పరిధి, వి.కోట మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం వద్ద విచ్చల విడిగా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా,అటువైపు అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదు.దీన్ని బట్టి చూస్తే అధికారులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.వి.కోటలోని అంబేద్కర్ కూడలిలో అటవీశాఖ కార్యాలయము సర్వే నెంబర్ 196-1నందు 18సెంట్ల విస్తీర్ణంలో అప్పటి బ్రిటిష్ పాలకులు అటవీశాఖ కార్యాలయం కోసం ఏర్పాటు చేశారు. ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం ఈ అటవీ భూమి దాదాపు కోటి రూపాయలకు పైగా విలువ చేస్తుంది.ఈ స్థలంలో అటవీశాఖలో పనిచేస్తున్న సిబ్బందికి నివాస గృహాలను యాబై సంవత్సరాల క్రితం నిర్మించారు.

అయితే ఆ తరువాత కొన్ని కారణాలవల్ల అటవీశాఖ సిబ్బంది వసతులు సరిగా లేవనే ఉద్దేశంతో ఆ నివాస గృహాలను ఉపయోగించకుండా కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయి.కానీ డిఆర్ఓ నివాసం ఉండడానికి లక్షలు వెచ్చించి భవనాన్ని నిర్మించి,అక్కడే కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. అయితే అక్కడ ఉండాలిసిన డిఆర్ఓ కూడా వేరే ప్రాంతంలో అద్దెకు నివాసం ఉంటూ కార్యాలయాన్ని ఇంతవరకు తెరవకపోవడం శోచనీయం.ఇదే అదనుగా భావించిన కొంతమంది అక్రమార్కులు నివాస ఫారెస్ట్ సిబ్బంది గృహాలను మరియు డీఆర్ఓ కార్యాలయం ముందు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.రాత్రిపూట ఇక్కడ మందు, విందుతో బాటు ఇతర అసాంఘిక చర్యలు యథేచ్ఛగా జరుగుతున్నా కనీసం అటువైపు ఫారెస్ట్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం లేదు.అలాగే ఇటీవల కొత్తగా వచ్చిన డిఆర్ఓ ఈ కార్యాలయాన్ని ఇంతవరకు తెరవకపోవడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయి.దీనిని బట్టి అసలు వి.కోటలో ఫారెస్ట్ కార్యాలయం ఉన్నదా లేదా? ఇక్కడ ఉండి అధికారులు పర్యవేక్షణ చేయక పోవడంతో అంతరాష్ట్ర సరిహద్దు మండలం యదేచ్ఛగా అక్రమ కలప రవాణా యదేచ్ఛగా సాగుతోంది. ఇక్కడ ఫారెస్ట్ అధికారులు మామూళ్లు తీసుకుని అక్రమార్కులకు పరోక్షంగా సహకరిస్తున్న తతంగంపై ప్రజలు పలురకాలుగా చర్చించుకొంటున్నారు.కార్యాలయం ముందు తోపుడు బండ్ల వద్ద నెలవారీ మామూళ్లు తీసుకుని ఇక్కడి సిబ్బంది జేబులు నింపుకొంటున్నారని కూడా తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా రేంజర్ స్పందించక పోవడం శోచనీయం. తాను ఏప్రిల్ నెలలో రిటైర్మెంట్ అవుతున్నాను,నాకు కావలసింది డబ్బులు, ఫారెస్ట్ అధికారులు క్రిందస్థాయి సిబ్బంది సమకూర్చాలని,అదే విధంగా అన్ని ఎఫ్.బి.ఓ లు పరిధిలో నాకు కావలసిన వ్యక్తి పనిచేస్తూ,అక్కడ ఏం జరుగుతున్నా,ఏమి మామూళ్లు తీసుకున్నా అది నాకే,మీరు చూసీ చూడనట్లు ఉండాలేగాని,నేను నియమించిన వ్యక్తిని ప్రశ్నించడం మీకు అధికారం లేదని, రేంజర్ తన షాడో పార్టీని ఏర్పాటు చేసుకున్నారని ప్రజల్లో చర్చజరుగుతోంది. దీంతో నియోజకవర్గం లోని ఎఫ్.బి.ఓ.లు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటూ కొంతమంది వద్ద వాపోయారు. అటవీశాఖ కార్యాలయం ఉన్న లేకున్నా ఇబ్బంది లేదు అన్న చందంగా రేంజర్ పరిస్థితి మారింది.

**వి.కోట ఫారెస్ట్ సిబ్బంది అక్రమాలకు అంతులేదు**

వి.కోట మండలంలో ఫారెస్ట్ సిబ్బంది పనిచేస్తున్నారా చేయలేదా? అక్కడ ఏమి జరుగుతుంది, ఇటువైపు నుండీ తమిళనాడుకు చింతచెట్ల కలప అక్రమ రవాణా గురించి విచారించిన దాఖలాలు లేవు.ఇంత జరగడానికి ప్రధాన కారణం రేంజర్ అని,ఆయన పై అధికారులు స్పందించి అటవీ కార్యాలయం ముందు అద్దెకిచ్చిన తోపుడు బండ్లను తొలగించి అటవీ కార్యాలయానికి దారి ఏర్పాటు చేసి డిఆర్ఓ కార్యాలయాన్ని తిరిగి ప్రారంభించాలని, డీ.అర్.ఓ.అందుబాటులో ఉండాలి,గజ బాధితులకు జరిగిన నష్టాన్ని అధికారులు తెలుసుకోవాలని,ఇటీవల అటవీ సరిహద్దు ప్రాంతాల్లో గజదాడుల నష్టాన్ని వ్యవసాయ కార్యాలయం దగ్గర నుండి తీసుకువచ్చి డిఆర్ఓకి ఇవ్వాలంటే కార్యాలయం ఎప్పుడూ మూతపడి ఉంటుందని గజ బాధిత రైతులు విలేకరుల వద్ద వాపోయారు.ఇకనైనా డీ.ఎఫ్.ఎఫ్.ఓ. స్పందించి వసూళ్లకు పాల్పడుతున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మంచు విష్ణుకు నోటీసులు పంపిన చంద్రగిరి పోలీసులు

**-విద్యార్థుల కిడ్నాప్ కేసులో నటుడు మంచు విష్ణుకు పోలీసుల నోటీసులు-ఈ కేసులో ఏ2గా విష్ణు, ఏ3గా మోహన్ బాబుపై కేసు నమోదు**

**-విచారణకు హాజరు కావాలని చంద్రగిరి పోలీసులు ఆదేశం --యూనివర్సిటీ పీఆర్వో సహా పలువురిని ఇప్పటికే అరెస్ట్ చేసిన పోలీసులు**

**-విష్ణు, మోహన్ బాబులను అరెస్ట్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

పెన్ పవర్ ఫిబ్రవరి 8. విద్యార్థి నాయకుల అపహరణ కేసులో ప్రముఖ నటుడు, 'మా' అధ్యక్షుడు మంచు విష్ణుకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. కిడ్నాప్ ఆరోపణలకు సంబంధించి విచారణకు హాజరు కావాలని ఆదివారం చంద్రగిరి పోలీసులు ఆదేశించారు. ఈ కేసులో మంచు విష్ణును ఏ2 (రెండో నిందితుడు)గా చేర్చినట్లు పోలీసులు తెలిపారు.మోహన్ బాబు యూనివర్సిటీలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ, ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌కు వెళ్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు షేక్ అలీ అక్బర్, వినోద్ కుమార్‌లను గత వారం కొందరు దుండగులు అడ్డుకున్నారు. వారిపై దాడి చేసి, బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి అపహరించినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై తిరుచానూరు, చంద్రగిరి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

ఈ కేసులో యూనివర్సిటీ పీఆర్వో సతీశ్‌ను ఏ1గా, మంచు విష్ణును ఏ2గా, ఆయన తండ్రి మోహన్ బాబును ఏ3గా చేర్చారు. సతీశ్‌తో పాటు మరికొందరు బౌన్సర్లను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. తాజాగా మంచు విష్ణుకు రెండు నోటీసులు అందాయి. విద్యార్థులపై పెట్టిన ఫిర్యాదుకు ఆధారాలు ఇవ్వాలని ఒక నోటీసులో, కిడ్నాప్ కేసు విచారణకు రావాలని మరో నోటీసులో పోలీసులు పేర్కొన్నారు.మరోవైపు, ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ మోహన్ బాబు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన విద్యార్థి సంఘాలు, వామపక్షాలు... విష్ణు, మోహన్ బాబులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేసి, అక్రమంగా వసూలు చేసిన రూ.26 కోట్ల ఫీజులను తిరిగి చెల్లించాలని కోరుతున్నాయి. ఈ కేసులో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.



